

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

సోమవారం,1 సెప్టెంబర్ 2025

8 పేజీలు


## కూటమి ప్రభుత్వంతోనే

# మహిళాభ్యున్నతి







- స్త్రీ శక్తి సక్సెస్ సభలో మంత్రి సుభాష్
- సూపర్ సిక్స్... సూపర్ హిట్
- మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం
- సీఎం చంద్రబాబు చిత్రపటానికి మహిళల పాలాభిషేకం
- స్త్రీ శక్తి పథకంతో మహిళల్లో ఆత్మ గౌరవం,సాధికారత
- తల్లీ, చెల్లి విలువ తెలియని జగన్ రెడ్డికి మహిళల విలువేం తెలుసు..

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో** : రాష్ట్రంలో ఆడబిడ్డలను, అక్కా చెల్లెమ్మలను సామాజికంగా,ఆర్థికంగా పైకి తీసుకొచ్చి, వారి కాళ్లపై వాళ్లు నిలబడి స్వయం అభివృద్ధి, ఆర్థిక స్వావలంబనతో ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ అన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై హర్షం వ్యక్తంచేస్తూద్రాక్షారామంలో నియోజకవర్గ స్థాయి "స్త్రీశక్తి-ఉచిత బస్సు పథకం సక్సెస్ సమావేశం" నిర్వహించారు.


తొలుత కూటమి ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తున్న పలు సంక్షేమాలపై పలువురు మహిళలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి మహిళలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనమంత్రి సుభాష్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను ఏడాది తిరగకుండానే 90 శాతం హామీలను అమలు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, మహిళ సాధికారత, మహిళా స్వావలంబనను దృష్టిలో ఉంచుకొనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేసారన్నారు. కుటుంబ వ్యవస్థలో ముఖ్య భాగమైన స్త్రీ శక్తి విధానాన్నే సూపర్ సిక్స్ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకం కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇందు కోసం ప్రభుత్వంపై ప్రతి నెలా రూ.162 కోట్ల చొప్పున ఏడాదికి రూ.1,942 కోట్ల రూపాయల భారం పడుతుందని, ఈ ప్రయాణ ఖర్చు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఏపీఎస్ఆర్టీసీకి చెల్లిస్తుందన్నారు. ముఖ్యంగా బాలురతో పాటు, బాలికల విద్యకు ఎంతో ప్రోత్సాహకంగా తల్లికి వందనం పథకం అని, పేదరికంలో ఉన్న కుటుంబాలు బాలికలను ఉన్నతంగా చదివించాలనే ఆలోచనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పథకం అమలు చేసి ఆడబిడ్డల చదువుకు అండగా నిలిచారని తెలిపారు.

ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు,జనసేనఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపేదకుటుంబానికి ఆర్థిక తోడ్పాటు అందించి, మహిళలకు ఆర్థికంగా భరోసా ఇవ్వడం జరుగుతుందని, మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసి సూపర్ సిక్స్ పథకాలకు సీఎం నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో స్త్రీ శక్తి అమలు చేశారని, పథకం అమలు తర్వాత మహిళల ప్రయాణ సంఖ్య 40 శాతం నుంచి అనూహ్యంగా 67 శాతానికి పెరిగిందని, ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో 74 శాతమున్న ఐదు రకాల బస్సులైన పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం సాగించవచ్చు అన్నారు. ఆర్టీసీలో మొత్తం 11,449 బస్సులు ఉండగా 8,458 బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తోందని, రాష్ట్ర వ్యాప్తంగా సగటున రోజుకు 25 లక్షల మంది మహిళలు, బాలికలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలు, బాలికలు పట్టణాల్లో ఉన్నత చదువులు, ఇతర ఉద్యోగాలు చేసుకునే అవకాశం వారికి లభిస్తుందని తెలిపారు.స్త్రీ శక్తి పథకం ద్వారా ప్రతి పేద కుటుంబంలో

- తరువాయి 2లో..

## మన మిత్రా యాప్ ద్వారా

# పన్నులు వసూళ్లు




- జిల్లాలో డిజిటల్ చెల్లింపులకే ప్రాధాన్యం
- గ్రామ పంచాయతిల పరిధిలో 3,58,297 అసెస్మెంట్‌లు
- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి
- జిల్లాలోని 299 గ్రామ పంచాయతీల్లో డిజిటల్ చెల్లింపు విధానం

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్** : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,పంచాయతీ రాజ్ డిపార్టుమెంటు ఆధ్వర్యంలో ప్రజలు సులభతరంగా పన్నులు చెల్లించేందుకు స్వర్ణ పంచాయితీ వెబ్‌సైట్ https://swarnapanchayat.apcfss.inను ప్రవేశపెట్టినట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 299 గ్రామ పంచాయతీలలో మొత్తం 3,58,297 అసెస్మెంట్లు నమోదు చేయబడ్డాయి. వీటిలో ప్రతి అసెస్మెంట్ ఆధారంగా ప్రజలు ఇంటి పన్నులను డిజిటల్ రూపంలోనే చెల్లించవలసి ఉంటుంది.

**-డిజిటల్ చెల్లింపులకు ప్రాధాన్యం**

ఇకపై నగదు చెల్లింపులకన్నా డిజిటల్ చెల్లింపులకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ పి. ప్రశాంతి స్పష్టం చేశారు. నెట్ బ్యాంకింగ్, డెబిట్/కెడిట్ కార్డు, క్యూఆర్ కోడ్, D.D, చెక్ రూపంలో కూడా డిజిటల్ చెల్లింపులు చేయుటకు

- తరువాయి 2లో..

## కూటమి ప్రభుత్వంలో

# గ్రామీణ రహదారులకు మహర్దశ

-ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

-మామిడాడ నుండి అప్పన పాలెం వెళ్లే 3 కిలోమీటర్ల బీటీ రోడ్డుకు కోటి 20 లక్షలతో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట,మేజర్‌న్యూస్:**గతవైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని గ్రామీణ రహదారుల మహర్దశ పట్టిందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట మండలం మామిడాడ నుండి ఏలేశ్వరం మండలం అప్పనపాలెంకు మూడు కిలోమీటర్లు కోటి 20లక్షల రూపాయలతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నెహ్రూ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడాడ చుట్టుపక్కల ఐదుగ్రామాల ప్రజలుఏలేశ్వరం వెళ్లేందుకు మామిడాడ నుండి అప్పన్నపాలెం వెళ్లేందుకు మూడు కిలోమీటర్లు పంచాయతీరాజ్ నిధులతో కోటి 20 లక్షల రూపాయలతో తారు రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని అన్నారు. అప్పన పాలెం వద్ద గత వరదల్లో బ్రిడ్జి కూలిపోవడం జరిగిందని రాబోయే రోజుల్లో 10 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణం కూడా చేపట్టడం జరుగుతుందని అన్నారు. అంతవరకు ఇర్రిపాక వద్ద ఏలేరు నదిపై తాత్కాలిక వంతెన నిర్మాణం జరిగిందని ప్రజలు ఆ బ్రిడ్జిని ఉపయోగించుకోవచ్చని అన్నారు. రామవరం రాజుపాలెం రోడ్డుకు 14 కోట్లు మంజూరయ్యాయని ఆ నిధులు కాంట్రాక్టర్ తీసుకుని పనిచేయటం లేదని తాత్కాలిక మారాముత్తులకు


- తరువాయి 2లో..

# డా సర్వేపల్లి జాతీయ ప్రతిభా పురస్కారం అందుకున్న డా. వెంకటస్వామి



పాలకొల్లు,మేజర్ న్యూస్: దక్షిణాది రాష్ట్రాలలో అత్యంత ప్రతిభావంతులైన,వివిధ రంగాలలో నిష్ణాతులైన వారికిచ్చే డా సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ప్రతిభా పురస్కారాన్ని శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల తెలుగు శాఖాధిపతి డా బూసి వెంకటస్వామి అందుకున్నారు. ఆదివారం గుంటూరు లోని లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో యస్పియల్టివో (సదరన్ ప్రైవేటు లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్) ఆధ్వర్యంలో జరిగినఅభినందన సభలో వెంకటస్వామికి అవార్డు ప్రధానం చేయబడింది. సభాధ్యక్షులు మాజీ యం యల్ సీ కె.ఎస్. లక్ష్మణరావు, ముఖ్య అతిధి సత్తెనపల్లి మాజీ యంయల్ఏ,చలపతి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఛైర్మన్ యల మంచిలి ఆంజినేయులు, అప్పుస్మా డైరెక్టర్ కాటూరి వెంకటేశ్వర రావు,ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పాలకవర్గ సభ్యులు,ప్రముఖ విద్యావేత్త డా.వి.కన్నామాష్టార్చే ఈఅవార్డు అందుకున్నారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ప్రతిభా పురస్కారం అందుకున్న డా.బూసి వెంకటస్వామిని కళాశాల ప్రిన్సిపాల్ డా.తిరువీధుల రాజరాజేశ్వరి,వైస్ ప్రిన్సిపాల్ .టికృష్ణ, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్ధినీ, విద్యార్ధులు,తెలుగు సాహితీ, భాషాభిమానులు అభినందనలు తెలియజేసారు.

# సేవాభావం అన్నది ప్రతీ ఒక్కరిలో ఉండాలి



పెనుమంట్ర,మేజర్ న్యూస్ : సేవాభావం అన్నది ప్రతీ ఒక్కరిలో ఉండాలని, అప్పుడే సమాజం కళకళ లాడుతుందని మానవతా జిల్లా శాఖ కన్వీనర్, విశ్రాంత అధ్యాపకులు కొత్త సత్యనారాయణ మూర్తి అన్నారు. ఆదివారం మార్టేరులోని మానవతా సంస్థ కార్యాలయంలో అధ్యక్షులు శిరం విశ్వనాథం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా రాజకీయ,ఆధ్యాత్మిక, సామాజిక సేవా రంగాలలో విశేష సేవలు అందిస్తున్న కవిటం నీటి సంఘ మాజీ అధ్యక్షులు మల్లిడి వెంకటరెడ్డి (సత్యవరం),నెగ్గిపూడి పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ అల్లం బాలసాయిరెడ్డిలను వారి సేవలకు గుర్తింపుగా సత్కరించారు.

పూర్వ మానవతా అధ్యక్షులు, జాతీయ క్రీడా కారులు కర్రి కృష్ణా రెడ్డి ఇటీవాల అందించిన శిక్షణతో ఎక్కువ మంది విద్యార్థులు క్రీడా ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందేలా కృషి చేసినందుకు పలువురు అభినందించారు. సమాజంలో అవసరం అయిన అందరికీ మంచి సేవలు అందిస్తున్న అంబులెన్సు డ్రైవర్ గుబ్బల శ్రీనివాస్ ను నెగ్గిపూడి మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ తరుపున ప్రతినిధులు డాక్టర్ సాక రాజు, డాక్టర్ నక్కా నరేష్ సత్కరించారు.ఈ కార్యక్రమం లో సంస్థ సెక్రటరీ బండి ప్రసాద్, ఎ. సత్యనారాయణ ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చిర్ల శ్రీనివాసరెడ్డి, రీజనల్ కమిటీ చైర్మన్ బాణాల శ్రీనివాస్, గ్రామ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ కర్రి వేణుబాబు, అల్లం భాస్కర రెడ్డి, చదువుల వెంకట నరేంద్ర శ్రీనివాసుల మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐకి కృతజ్ఞతలు తెలుపుతున్న ప్రజలు

**– రోడ్డుకి మరమ్మతులు చేయించిన ఎస్ఐ క్రాంతి కుమార్**



జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ : మండలంలోని తాటాకుల గూడెం వద్ద జాతీయ రహదారి వర్షాలకు గోతులు పడడంతో వాహన చోధకులు స్థానికులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన జీలుగుమిల్లి ఎస్ఐ వి.క్రాంతి కుమార్ మరమ్మతు పనులు చేపించారు. ఆర్టీవో చెక్ పోస్ట్ సమీపంలో జాతీయ రహదారిపై ఏర్పడ్డ పెద్ద పెద్ద గోతులను జెసిబి సహాయంతో ఆదివారం మరమ్మతులు చేయించారు.

జాతీయ రహదారి పైన గోతులు అత్యంత ఆధ్వానంగా ఉండడంతో ప్రయాణికులు వాహనాలు, వాహన చోధకులు పడుతున్న ఇబ్బందులను గమనించి తన సొంత ఖర్చులతో రహదారికి మరమ్మతులు చేయించారు. రహదారి సంబంధిత శాఖ అధికారులు తమకు ఎందుకులే అని మరమత్తు పనులు వదిలేసారని స్థానికులు ఆరోపించారు. ప్రజల రక్షణే తమ బాధ్యత అనుకున్న ఎస్ఐ క్రాంతి కుమార్ మరమ్మతులు చేపించడంతో వాహన చోధకులు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఎస్ఐ సారు తమరికి కృతజ్ఞతలు అంటున్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి



కొయ్యలగూడెం రూరల్ ,మేజర్ న్యూస్ : ఎంతో ఘన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీనీ గ్రామీణ ప్రాంతాలలో మరల పూర్వవైభవనికి కృషి చేస్తాం అని జిల్లా కార్యదర్శి పొన్న రామచంద్ర రావు పేర్కొన్నారు. కొయ్యలగూడెం పట్టణ అధ్యక్షుడు గుత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కాంగ్రెస్ పార్టీ ముఖ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన పొన్న రామచంద్రరావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మద్దుకూరి బుచ్చిరాజు, కునపోము రాజా రత్నం, పాల్గొని ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం గూర్చి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ భారతదేశాన్ని పరిపాలన సాగించినప్పుడు ఇప్పుడు ఉన్నటువంటి కుళ్ళి రాజకీయాలు లేవని అన్నారు.పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పుర్వ వైభవం వస్తుం దని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మో హ[న్రావు ఆదేశాల మేరకు మండల కేంద్రాలలో అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్నటువంటి అన్నివర్గాల ప్రజలను కలుపుకుని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని చెప్పారు. అనంతరం నూతనంగా కాంగ్రెస్ పార్టీలోకి వివిధ పార్టీలకు చెందిన ఉత్సాహవంతమైన యువకులను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాలి శ్రీను, తమిర్చి వెంకటేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే మహిళాభ్యున్నతి

మొదటిపేజి తరువాయి

ప్రయాణ ఛార్జీల రూపంలో నెలకు రూ.1000 నుంచి రూ.1500 వరకు ఆదా అవుతుందన్నారు. అలాగే దీపం -2 పథకం ద్వారా ప్రతి కుటుంబానికి మూడు ఎల్పీజీ సిలిండర్లు ఉచితంగా అందజేయడంతో పేద మధ్యతరగతి కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గిందిని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మి, బళ్ళ లక్ష్మి, వయిట్ల గజలక్ష్మి, విజయలక్ష్మి, పెద్ద ఎత్తున వీర మహిళలు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మన మిత్రా యాప్ ద్వారా పన్నులు వసూళ్లు

మొదటిపేజి తరువాయి

సౌకర్యం ఉంది. పన్నులు నేరుగా గ్రామ పంచాయితీ ట్రెజరీ ఖాతాలోనే జమ అవుతాయి.

**-ప్రతిఒక్కరూ "మన మిత్రా"యాప్ ఉపయోగించాలి**

పతి పౌరుడు స్వర్ణ పంచాయితీ వెబ్సైట్ లేదా మన మిత్రా యాప్ ద్వారా ఇంటి పన్నులు చెల్లించవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రతిఇంటి అసెస్మెంట్నెంబర్ తప్పనిసరిగా మ్యాప్ అయ్యి ఉండాలి.

**-"జిల్లా ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి"**

డిజిటల్ చెల్లింపులు సమయం ఆదా,పారదర్శకత పెరుగుతుంది.అవినీతి అవకాశాలు తగ్గి, నేరుగా పంచాయితీ ఖాతాలోనే నగదు మొత్తాలు జమ అవుతాయి.ప్రజలకు అవగాహన కల్పించడానికి పంచాయతీ స్థాయిలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నాం,ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మన మిత్రా యాప్ వినియోగించాలి. గ్రామాల పంచాయతీల ఆర్థిక పరిపుష్టిలో భాగస్వామ్యం అవ్వాలి

## కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రహదారులకు మహర్దశ

మొదటిపేజి తరువాయి

28 లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగిందని వారం రోజులనే పనులు పూర్తి మొదలుపెట్టడం జరుగుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో ఎస్సీ ఎస్.అప్పలరాజు, జీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రేఖ బుల్లి రాజు, మండపాక అప్పన్న దొర, పంచాయతీరాజ్ ప్రాజెక్టు డిఈ గంగాధర్, గల్లా శ్రీను, ఎంపీటీసీ వేగి చల్లారత్నం రామకృష్ణ, పెంటకోట సత్యనారాయణ, సర్పంచ్ కర్రీ సూర్యకుమారి శ్రీనివాస్, బోదిరెడ్లసుబ్బారావు,గండేకాశి,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పస గొడుగుల బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ టీవీ రామకృష్ణకు డాక్టరేట్



పెంటపాడు, మేజర్ న్యూస్ : హైదరాబాదులోని సురవరంప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ (శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం) డాక్టర్ నందమూరి తారకరామారావు కళామందిరం నందు శనివారం సాయంత్రం జరిగిన డాక్టరేట్ల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ పెంటపాడు మండల విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న తాళ్లూరి వెంకట రామకృష్ణ కృష్ణ కు గౌరవ డాక్టరేట్ అవార్డును అందజేశారు. తాళ్లూరి వెంకట రామకృష్ణ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా,ఎల్యఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులుగా, గ్రేడ్2 ప్రధానోపాధ్యాయులుగా, మండల విద్యా శాఖాధికారిగా వివిధ హోదాలలో గత 40 సంవత్సరాలు గా విద్యారంగంలోనూ సోషల్ సర్వీసెస్ లోనూ చేస్తున్న సేవలను గుర్తించి ఆయనకు సోషల్ సర్వీసెస్ విభాగంలో గౌరవ డాక్టర్ అవార్డును ప్రధానం చేసిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ,ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ ,రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ వారు సంయుక్తంగా గౌరవ డాక్టరేట్ ను అందజేసి సత్కరించారు. ఇంతటి గౌరవం లభించడం ద్వారా మరింత బాధ్య తలు పెరిగాయని అవార్డు గ్రహీత టి వి రామకృష్ణ తెలియజేశారు.

# వ్యవసాయ రంగంలో ఆధునిక యాంత్రీకరణ రైతుకు మేలు






**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** వ్యవసాయ రంగంలో ఆధునిక యాంత్రీకరణ అయిన డ్రోన్లు వినియోగం అన్ని విధాల రైతుకు శ్రేయస్కరమని, పెట్టుబడిని గణనీయంగా తగ్గించేందుకు ఈ సాంకేతికత ఉపయో గపడు పడుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రైతులకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక మండల పరిధిలోని ద్రాక్షారామంలో వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రామచంద్రపురం కే.గంగవరం మండలాల వ్యవసాయ యాంత్రీకరణ కిసాన్ డ్రోన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడు తూ మొత్తం 7 డ్రోన్లను 7 రైతుగ్రూపులకు 68 లక్షల 60 వేలు రూపాయలతో పంపిణీ చేయగా వీటిలో 54 లక్షల 88 వేల రూపాయలను ప్రభుత్వం సబ్సిడీగా అందించిందన్నారు. ఈ మొత్తం వ్యయంలో 13 లక్షల 72 వేల రూపాయలను రైతు వాటాగా చెల్లించారన్నారు. ఇప్పటికే డ్రోన్ల వినియో గంపై పైలట్లకు 15 రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి వ్యవస్థకు దార్శనికత కలిగిన నాయకుడు అవసరమని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర సాధన కొరకు ముందు సాగుతుందన్నారు. దీనిలో భాగంగా వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలను తీసుకుని వచ్చి ఆధునిక సాంకేతికతను జోడిస్తూ పెట్టుబడి ఖర్చులను లేబర్ సమస్యను అధిగమించే దిశగా ముందుకు సాగుతుందన్నారు. డ్రోన్ల వినియోగం చాలా ఉపయోగకరంగా ఉంటుందని, వీటిని వివిధ పనులకు ఉపయోగిస్తూ, రైతులకు సమయం, డబ్బు ఆదా చేయడంలో డ్రోన్ వ్యవస్థ కీలకంగా మారిందన్నారు. డ్రోన్ల ప్రధానంగా విత్తనాలు చల్లడం , కష్టమైన ప్రదేశా లలో లేదా పెద్ద పొలాలలో విత్తనాలను వేగంగా, సమర్థవంతంగా చల్లగలవన్నారు. సాంప్రదాయ పద్ధతుల కంటే ఇది చాలా వేగంగా పనిచేయడం జరుగుతుందన్నారు. పంటల ఆరోగ్య పర్యవేక్షణ కొరకు డ్రోన్‌లలో అమర్చిన కెమెరాలు, సెన్సార్ల ద్వారా పంటల ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తాయన్నారు. ఏదైనా తెగుళ్లు, వ్యాధులు ఉన్నా లేదా నీటి లభ్యత తక్కువగా ఉన్నా వెంటనే గుర్తించగలవన్నారు. పురుగుమందులు, ఎరువులు చల్లడం వంటి పనులు ఎంతో కచ్చితంగా సులభతరంగా సమర్థవంతంగా నిర్వహిస్తాయన్నారు. అవసరమైన చోట మాత్రమే రసాయనాలను చల్లడం ద్వారా క్రిమిసంహారక మందుల అనవసర వినియోగాన్ని తగ్గిస్తుందన్నారు.పర్యావరణానికి హానినితగ్గిం చడంలో సహాయపడుతుం దన్నారు.

డ్రోన్‌లు తీసిన డేటా ఆధారంగా పంటల దిగుబడిని అంచనా వేయవచ్చునన్నారు. రైతులకు తమ పొలాల నుండి ఎంత దిగుబడి వస్తుందో ముందుగానే అంచనా వేయడానికి సహాయ పడుతుందన్నారు. డ్రోన్‌లలోని థర్మల్ సెన్సార్‌లు పొలంలో తేమ స్థాయిలను గుర్తించి, నీటి అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తిస్తాయన్నారు. దీనివల్ల నీటిని అనవసరంగా వాడకుండా సమర్థవంతంగా వినియో గించుకోవచ్చునన్నారు.

ఈ విధంగా వ్యవసాయంలో డ్రోన్ల వాడకం వల్ల పంట దిగుబడిని పెంచడం, ఖర్చులను మానవ శ్రమను తగ్గిస్తూ వ్యవసాయ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడం సాధ్యమవు తుందన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో బాధిత వర్గాలకు ఆహార పొట్లాలను సరఫరా చేశాయని ఆయన తెలిపారు. స్వామి అయ్యప్ప, శ్రీనివాస్, శ్రీరామ్, వెంకటేశ్వరరావు, కోదండరాం, వీరభద్ర, శివ శంకర్ రైతులకు డ్రోన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్ అక్కల రిషిత్ రామ్, వ్యవసాయ అధికారి గురుమూర్తి, మణిదీప్ వ్యవసాయ శాఖ ఏడి నాగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సండే ఆన్ సైకిల్ ప్రోగ్రామ్‌లో పాల్గొన్న ఎస్సై మౌనిక



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పి జి.బిందుమాధవ్, డిఎస్పి డి.శ్రీహరిరాజుల ఆదేశాల మేరకు ఫిట్ ఇండియాలో భాగంగా సండే ఆన్ సైకిల్ కార్యక్రమం ఆదివారం సుధాకాలనీ పరిసరాలలో పెద్దాపురం ఎస్సై వి.మౌనిక ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో భాగంగా ఎస్సై మౌనిక తెలుపుతూ శారీరక ధృడత్వం మరియు ఆరోగ్యంను ప్రోత్సహించడం, వాహనాల వినియోగం తగ్గించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు సహకరించడం, పోలీస్ సిబ్బంది మరియు ప్రజలు సైకిలింగ్‌ను ఆరోగ్యకరమైన అలవాటుగా స్వీకరించాలని తెలుపుతూ, కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు సుస్థిర జీవనశైలి ప్రోత్సహించడంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎస్సై మౌనిక తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమల హాస్పిటల్ సందర్శించిన డాక్టర్ ఉమర్ అలీషా

**- ఆపరేషన్ సింధూర్ స్ఫూర్తితో మోడీ గణేష్ విగ్రహం ఆకట్టుకుంటుంది : డాక్టర్ ఉమర్ అలీషా**

**- ఉమర్ అలీషాను ఘనంగా సత్కరించిన తిరుమల హాస్పిటల్ ఎండి డాక్టర్ గౌరీ శేఖర్**

**కాకినాడ రూరల్, మేజర్‌న్యూస్ :** ఆపరేషన్ సింధూర్ స్ఫూర్తితో ఏర్పాటుచేసిన మోడీ గణేష్ విగ్రహం అందరినీ ఆకట్టుకుంటుందని డాక్టర్ అమర్ అలీషా ట్రస్ట్ పీఠాధిపతి ఉమర్ ఉమర్ అలీషా అన్నారు. స్థానిక ఏపీఎస్పీ ఎదురుగా తిరుమల హాస్పిటల్‌లో ఎండి డాక్టర్ గౌరీ శేఖర్ ఏర్పాటు చేసిన ప్రధాని మోడీ వేషధారణలో ఉన్న మట్టి విగ్రహాన్ని గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని చూడడానికి పిఠాపురం ఉమర్ అలీషా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ ఉమర్ అలీషా విచ్చేసి, గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గౌరీ శేఖర్ శాలువాతో ఘనంగా సత్కరించి మోడీ గణేష్ జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో




ఉమర్ అలీషా పీఠం కన్వీనర్ పేరూరు సూరిబాబు, అకౌంటెంట్ సత్యనారాయణ, రేఖా ప్రకాష్, విశ్రాంతి నాగలక్ష్మి, బందే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో శ్రీ రాధాష్టమి ఉత్సవ మహోత్సవం





**కాకినాడ, మేజర్ న్యూస్ :** హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో పవిత్రమైన శ్రీ రాధాష్టమి ఉత్సవ మహోత్సవ కార్యక్రమం 31 ఆగష్టు 2025 (ఆదివారం) న కాకినాడలోని శ్రీ వింజమూరి వెంకట సుబ్బారావు, రాధా మాధవి నివాసంలో ఘనంగా నిర్వహించబడింది. రాధాష్టమి సందర్భంగా భక్త సమాజం కోసం అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఉదయం 11.00 గంటలకు సంకీర్తన, 11.30 గంటలకు రాధారాణి మహత్యంపై ప్రత్యేక ఉపన్యాసం, 12.30 గంటలకు రాధా అష్టకం పారాయణం, ప్రత్యేక భజనాలు, 1.00 గంటలకు మంగళారతి అనంతరం మహా ప్రసాద వితరణ జరిగింది. భక్తి స్వరూపిణిగా ప్రసిద్ధి చెందిన రాధారాణి, శ్రీకృష్ణుని నిత్య సహచరిణి. ఆమె కృప వలన శ్రీకృష్ణుని సులభంగా పొందవచ్చని భక్తులు విశ్వసిస్తారు. హరే కృష్ణా మూవ్‌మెంట్ వైంకటేశ్వర ప్రభు దాస శ్రీ రాధారాణి మహిమను భక్తులకు వివ రిస్తూ ప్రవచనం ఇచ్చారు. కార్యక్రమం అనంతరం, భక్తులకు శ్రీమన్నారాయణుని ప్రసాదం అందజేయబడింది.

## సోమవారం యధావిధిగా పీజీఆర్ఎస్ కార్యక్రమం

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో సెప్టెంబర్ 1వ తేదీన సోమవారం కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి రాలేని అర్జీదారులు, వారి యొక్క అర్జీలను మీకోసం.ఎపి.జీవోవి.ఇన్ వెబ్‌సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు వారి యొక్క అర్జీల యొక్క స్థితి తెలుసుకోడానికి 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు.

# జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆగస్టు 31వ తేదీ క్విట్ ఇండియా జూన్ ప్రారంభోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 7:00 గంటలకు కాకినాడ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి.బిందుమాధవ్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయం కాకినాడ నుండి సైకిల్ ర్యాలీని ప్రారంభించి సర్పవరం జంక్షన్ వరకు వచ్చి తిరిగి జిల్లా పోలీస్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్, కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పాటిల్ దేవరాజ్ మనీష్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి కే.వి.సత్య నారాయణ, ఏఆర్ డిఎస్పి శ్రీహరి, కాకినాడ పట్టణం మరియు రూరల్‌కు చెందిన సిఐలు, ఎస్సైలు మరియు ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రంపచోడవరం జిల్లా ఏర్పాటుకై ఉద్యమం





**– అఖిలపక్షం సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రాజమండ్రి వద్దు రంపచోడవరం ముద్దు అనే నినాదంతో ఆదివారం రంపచోడవరంలో భారీ ఎత్తున గిరిజన సంఘాలు, ప్రజా సంఘాలు ర్యాలీ, సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. పరిపాలనా సౌలభ్యం అనేది మానవ హక్కుగా పరిగణించి ప్రజలకు పరిపాలన చేరువ చేయాలని వక్తలు పేర్కొన్నారు. ముందుగా రంపచోడవరం స్టేట్ బ్యాంక్ వద్ద నుండి ప్రారంభమైన ర్యాలీ మెయిన్ రోడ్, ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్ మీదుగా సాగింది. ఈ సందర్భంగా రాజమండ్రి వద్దు రంపచోడవరం ముద్దు అనే నినాదంతో ర్యాలీలో గిరిజన నాయకులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు నినాదాలు చేశారు. స్టేట్ బ్యాంకు వద్ద జరిగిన సమావేశంలో రంపచోడవరం ఎంపీపీ బంధం శ్రీదేవి, కొండమొదలు సర్పంచ్ వేట్ల విజయ, రంపచోడవరం జిల్లా సాధన సమితి కన్వీనర్ బాలు అక్కిస సహా పలువురు గిరిజన నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు మానవ హక్కుల ప్రతినిధులు మాట్లాడుతూ రంపచోడవరం జిల్లా కేంద్రం ఆవశ్యకత గురించి మాట్లాడారు. రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక నూతన జిల్లా ఏర్పాటు చేయాలని రంపచోడవరం జిల్లా సాధన సమితి కన్వీనర్ బాలు అక్కిస ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. గతంలో ఐదేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం జిల్లాల పునర్విభజన చేసే సమయంలో రంపచోడవరం ప్రత్యేక జిల్లా ఏర్పాటు కొరకు ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన, గిరిజనేతర నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు ఉద్యమించారని బాలు అక్కిస పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఐదేళ్ల క్రితం రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా సాధన సమితి సమావేశమై నూతన జిల్లా రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ మీటింగ్‌లో తీసుకున్న తీర్మానం ప్రకారం రంపచోడవరం జిల్లా సాధన సమితి ఏర్పాటు చేయడం, కన్వీనర్ గా బాలు అక్కిసను ఎన్నుకోవడం జరిగింది. అలాగే ఈ కమిటీలో పల్లాల లచ్చిరెడ్డి, యాట్ల విజయ, సీతంశెట్టి సీతారామ రత్తిరెడ్డి, మద్దేటి అంజిరెడ్డి, సోడిశెట్టి వరకిరణ్, అడబాల బాపిరాజు, పి.ఆర్.పి. శ్రీను, మరికొందరు కమిటీ ప్రతినిధులుగా ఉన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రతి మండలంలో రంపచోడవరం నూతన జిల్లా సాధన కొరకు కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాగా గతంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అప్పటి జిల్లా కేంద్రమైన కాకినాడ వెళ్లి మండల కమిటీ ప్రతినిధులు కొంతమంది వెళ్ళి రంపచోడవరం జిల్లా ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని వినతిపత్రాన్ని ఇచ్చామన్నారు. అలాగే రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని ఏజెన్సీ మండలాల్లో ఒక రోజు స్వచ్ఛందంగా బంద్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసారు. అయితే గత ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలు స్వీకరించకుండా ఏకపక్షంగా పాడేరు కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేసి, రంపచోడవరం ఏజెన్సీ మండలాలను పాడేరు జిల్లాలో విలీనం చేయడం జరిగిందన్నారు. ఆ తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎలక్షన్ ముందు రంపచోడవరం చింతూరు ఏజెన్సీ మండలాల ప్రజల ఇబ్బందులు దృష్టిలోఉంచుకొని కచ్చితంగా రంపచోడవరం జిల్లా ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందేనని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మరలా కొత్త జిల్లాల పునర్విభజన చేస్తున్న సందర్భంగా ఈ ప్రాంతంలోని ప్రజలు, నాయకులు గట్టిగా డిమాండ్ చేస్తే రంపచోడవరం జిల్లా ఏర్పడే అవకాశం ఉందన్నారు. కొత్త జిల్లా ఏర్పాటుకు కావలసిన హంగులు అన్నీ రంపచోడవరంలో ఉన్నాయన్నారు.కాబట్టి రాజమండ్రి జిల్లాలో రంపచోడవరం ఏజెన్సీప్రాంతాన్ని కలపకుండా, తప్పనిసరిగా రంపచో డవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. రంపచోడవరం జిల్లా సాధన కొరకు రంపచోడవరంలో నిర్వహించిన సమావేశంలో ఏజెన్సీ మండలాల నుండి గిరిజన సంఘాల ప్రతినిధులు, కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆదివాసీ సంఘాల నాయకులు పలువురు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసు నమోదు

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** పాత కక్షలు నేపథ్యంలో ఏర్పడిన వివాదంలో యువకులు మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడి కత్తులు దూసుకునే పరిస్థితి తలెత్తింది. రావులపాలెం సీఐ శేఖర్ బాబు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలో రావులపాడు గ్రామానికి చెందిన మానేపల్లి సురేష్.. పాత కక్షల నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన బద్దె రాజుపై పదునైన ఆయుధంతో దాడి చెయ్యగా గాయపడిన బద్దె రాజు ప్రాణాపాయ స్థితిలో రాజమండ్రి ఆసుపత్రి నందు చికిత్స పొందుచున్నాడు. బద్దె రాజు ఇచ్చిన రిపోర్టుపై రావులపాలెం ఎస్సై జి.చంటి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా, నేరస్తుడు పరారీలో ఉన్నట్లు తెలిపినారు.

# విద్యాంజలి ఇంటరాక్ట్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రతిష్టాపన

**కాకినాడ, మేజర్ న్యూస్ :** రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో స్పాన్సర్ చేసిన విద్యాంజలి హైస్కూల్లో ఇంటరాక్ట్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రతిష్టాపన ఉత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. క్లబ్ అధ్యక్షులుగా పి.ఐశ్వర్య, కార్యదర్శిగా ఒమేరా మెహరీన్, ఉపాధ్యక్షులుగా పి.మహాలక్ష్మి, కోశాధికారిగా పిజ కాటూన్, క్లబ్ అడ్వైజర్‌గా కే.శివాజీ, పోలియో చైర్‌పర్సన్‌గా లోకేష్ సాయి ఫణీంద్ర, ఇంటర్నేషనల్ సర్వీస్ డైరెక్టర్‌గా కే.వివేక్, ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పి.ఆదిత్య, యూత్ సర్వీస్ డైరెక్టర్గా ఎన్.మాన్వి దేవి బాధ్యత స్వీకరించారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఉపాధ్యక్షులు పవన్ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సాన, రోటరాక్ట్ ఇంటరాక్ట్ సబ్ కమిటీ చైర్పర్సన్ చిరంజీవి రెడ్డి, నేతి నాగేశ్వరరావు, విద్యాంజలి పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్య, పలువురు పాల్గొని క్లబ్ కార్యవర్గ బాధ్యతలు స్వీకరింపచేశారు.క్లబ్ ఉపాధ్యక్షులు మాజేటి పవన్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి సేవా కార్యక్రమాల నిర్వహణ లో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలన్న ప్రధాన ఆశయంతో అంతర్జాతీయ సంస్థ




ఇంటరాక్ట్ క్లబ్‌ను ఏర్పాటు చేసిందన్నారు. దీని ద్వారా విద్యార్థుల్లో సేవా భావంతో పాటు క్రమశిక్షణ మరియు సామాజిక విషయాలు అవగాహన చేసుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. క్లబ్బు ఏర్పాటుకు విద్యాంజలి పాఠశాల యాజమాన్యం అవకాశం కల్పించడం పట్ల చిరంజీవి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# జాబ్ మేళాలో 32 మంది ఎంపిక

**– నియామక పత్రాలు అందజేసిన ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంకుమార్**




**రామచంద్రపురం,మేజర్‌న్యూస్:** రామచంద్రపురం నియోజకవర్గంలో నిరుద్యోగ నిర్మూలనకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి చేస్తున్నారని ఉపాధి ప్రాజెక్టు డైరెక్టర్ రామకుమార్ అన్నారు. మంత్రి సుభాష్ సూచనల మేరకు వారం వారం జాబ్ మేళా కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురంలోని ఉపాధి కార్యాలయం ఆదివారం జరిగిన జాబ్ మేళాలో వివిధ కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూలో ఎంపికైన 32 మంది అభ్యర్థులకు ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంకుమార్ నియామక పత్రాలు అందించారు. ఈ జాబ్ మేళాలో మదర్ సొన్ సుమీ కంపెనీలో 27, ముతూట్ ఫైనాన్స్‌లో 05 మొత్తం 32 మంది ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన వారందరూ చెన్నై, కాకినాడ, కోనసీమ జిల్లాలలో విధులు నిర్వహిస్తారని తెలిపారు. రామచ ంద్రపురం నియోజవర్గంలో నిరుద్యోగ నిర్మూలన కోసం జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పన ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీల ప్రతినిధులు, తదితరులు హాజరై ఉద్యోగానికి ఎన్నికైనవారికి అభినందనలు తెలియజేశారు. ఉద్యోగం పొందిన 32 మంది మంత్రి సుభాష్‌కి, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంకి, కంపెనీ ప్రతినిధులకు, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంకుమార్, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# సున్నంపాడు వద్ద రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలం సున్నంపాడు గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. ఏజెన్సీలో పర్యాటక అందాలు తిలకించేందుకు మోటార్ బైక్‌పై వచ్చిన వ్యక్తులను ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. తూర్పుగోదావరి జిల్లా బొబ్బర్లంక గ్రామానికి చెందిన మర్రెడి ఫణీంద్ర (37) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మారేడుమిల్లి అటవీ ప్రాంతానికి విహారయాత్రకు వచ్చి తిరిగి వెళుతున్న సమయంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో సంఘటనా స్థలంలోని ఫణీంద్ర మరణించడం జరిగింది. కాగా ఈ ప్రమాదంలో మరొకరు స్వల్పంగా గాయపడ్డారు. మృతదేహాన్ని రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మారేడుమిల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 7న చంద్రగ్రహణం సందర్భంగా శ్రీ మరిడమ్మ అమ్మవారి దర్శనం ఉండదు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఈ నెల 7వ తేదిన చంద్రగ్రహణం సందర్భంగా దేవస్థానం మహానివేదన మధ్యాహ్నం 12.30 గంటల అనంతరం దేవస్థాన ద్వారములు మూసివేయబడునని సంప్రోక్షణ అనంతరం శ్రీ మరిడమ్మ అమ్మవారి పున:దర్శనం 8వ తేది ఉదయం 8 గంటలకు అమ్మవారి దర్శనం యదావిధిగా ఉంటుందని దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి తెలిపారు. అలాగే 7వ తేది ఆదివారం చంద్రగ్రహణం సందర్భంగా ప్రతీ ఆదివారం నిర్వహించే అన్నదానం నిర్వహించబడదని కావున భక్తులు గమనించవలసినదిగా ఆమె కోరారు.

# కాకినాడ బార్ అసోసియేషన్‌లో రాష్ట్ర కార్యవర్గం సమావేశం




**కాకినాడ, మేజర్ న్యూస్** : కాకినాడ బార్ అసోసియేషన్‌లో నవ్యాంధ్రప్రదేశ్ అడ్వకేట్ క్లర్క్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ న్యాయవాది, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరు సుబ్రహ్మణ్యం, నరహరిశెట్టి రవికృష్ణ, చెక్కపల్లి చంటి, ముప్పాళ్ళ సుబ్బారావు, గాదం సత్య ప్రభాకర్ రావు హాజరై ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. న్యాయవాదుల గుమాస్తాలకు ప్రభుత్వం తగిన రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని నవ్యాంధ్రప్రదేశ్ అడ్వకేట్స్ క్లర్క్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం స్పష్టం చేసింది. ఆదివారం కాకినాడ అడ్వకెట్ క్లర్క్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సీరియల శ్రీనివాస్ అధ్యక్షతన బార్ అసోసియేషన్ భవనంలో నిర్వహించిన సమావేశంలో గుమాస్తాలు ఎదుర్కొంటున్న సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, మరణానంతర లబ్ధి (డెత్ బెనిఫిట్) వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు అంగులూరి సుబ్బయ్య మాట్లాడుతూ గుమాస్తాల జీవన స్థితిగతులు దయనీయంగా ఉన్నాయని, ప్రభుత్వం తీసుకొచ్చిన యాక్ట్ 13/92 –ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్స్ క్లర్క్ వెల్ఫేర్ ఫండ్ ను అమలు చేయడంలో ఉన్న లోపాలను తక్షణమే సరిదిద్దాలని డిమాండ్ చేశారు. మరణానంతరం కుటుంబ సభ్యులకు అందే ఆర్థిక సహాయం పెంచాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్ల భాస్కరరావు మాట్లాడుతూ గుమాస్తాల పిల్లల విద్య, కుటుంబ భద్రత కోసం ప్రత్యేక నిధి అవసరమని చెప్పారు. ప్రభాకర్ నాయుడు గుమాస్తాల సంక్షేమ నిధిని బలపరచడం కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో కాకినాడ అసోసియేషన్ సెక్రటరీ డి.రాంబాబు, జాయింట్ సెక్రటరీ జి.ఎస్.ఆర్. కృష్ణ, కోశాధికారి యండూరి గోపి, సురేష్ వల్లభపురపు, తోగరముడి సుధాకర్, నక్కెడిమిల్లి నాగేశ్, చెండాడ నెరిక్షణారావు, పొతురాజు సంబశివారావు, దొమతొటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

# ఆధ్యాత్మికతతో "బాలలగణపతి" ఉత్సవాలు



**అనపర్తి, మేజర్ న్యూస్ :** సమాజంలో వచ్చిన సాంకేతిక విప్లవంతో ఎల్కేజీ పిల్లల నుండి పీజీ విద్యార్థిని విద్యార్థుల వరకు క్షణం తీరిక లేకుండా గడుపుతున్న ఈ రోజుల్లో పిల్లలలో ఆధ్యాత్మిక భావాలు రావడం అనేది చాలా సంతోషం. విద్యాబుద్ధులు ప్రసాదించే గణపతి పూజకు చెందిన" వినాయక చవితి" అంటే పిల్లల నుండి పెద్దల వరకు ఉత్సాహమే ఆ ఉత్సాహంతోనే వారిలో వికసించిన ఆధ్యాత్మిక పరిమళాలతో అనపర్తి మండలం రామవరం గ్రామంలో స్థానిక మూల వీధికి చెందిన కొంత మంది విద్యార్థులు మూలవీధిలో మొదటిసారిగా పడాల సురేష్ రెడ్డికి సంబంధించిన స్థలములో బాల గణపతి ఏర్పాటు కు సన్నాహాలు చేసి బుధవారం నుండిఎంతో ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలలో భాగం గా ఆదివారం "బాలగణపతి" గ్రామ ఊరేగింపు పిల్లలే మంగళ వాయిద్యాలు వాయిస్తూనిర్వహించారు ఈ పిల్లల్లో ఉన్న ఆధ్యాత్మిక భావనతో హంగు హార్భాటాలుగా పోకుండా శాస్త్ర యుక్తంగా ఈ బాలల "గణపతి" ఊరేగింపు గ్రామస్తులను ఆకట్టుకుంది ఈ పిల్లను కలిగిన గణపతి స్ఫూర్తి కి పెద్దలతో సహా అందరూ ఫిదా అవుతున్నారు.

# నేడు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ - ఆర్డీఓ శ్రీరమణి



పెద్దాపురం, మేజర్‌న్యూస్ : సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. కావున డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో గల ప్రజలు ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆమె తెలిపారు.

# పదవి విరమణ అనంతరం సమాజ సేవ చేయాలి



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ పదవి విరమణ అనంతరం తాము పని చేసిన సంస్థకు, సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలని ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా రీజినల్ కార్యదర్శి పి సత్యానందం పిలుపునిచ్చారు. గత 37 సంవత్సరాలుగా ఏపీఎస్ఆర్టీసీ ఏలేశ్వరం డిపోలో కండక్టర్గా కండక్టర్‌గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న నాగులపల్లి వెంకటరావు (ఎన్ వి రావు) సన్మాన సభకు రీజనల్ కార్యదర్శి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఏదో ఒక రోజు పదవి విరమణ తప్పదు అన్నారు, తదనంతరం తాము పని చేసిన సంస్థకు సమాజానికి తమ యొక్క సూచనలు సలహాలను అందించాలని కోరారు. ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి యు బి ఎం కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్ కన్వెన్షన్‌లో నిర్వహించిన సన్మాన సభ కార్యక్రమంలో కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కండక్టర్ ఎన్.వి రావును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. 37 సంవత్సరాల సర్వీసులో ఏ ఒక్క చిన్న రిమార్క లేకుండా విధులు నిర్వహించడం అంటే సామాన్యమైన విషయం కాదన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించిన ఎన్ వి రావు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడన్నారు. తొలిత ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందిన ఎన్ వి రావు దంపతులను ర్యాలీగా ఊరేగింపు జరిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ జి వి సత్యనారాయణ, డిపో డిఎం ఆఫీస్ ఇంచార్జ్ జి.వి.రామారావు గారు, ట్రాఫిక్ ఇంచార్జ్ కె.రుక్మిణి దేవి ,ఏలేశ్వరం డిపో ఎన్.ఎమ్. యు కార్యదర్శి కె.త్రిమూర్తులు గారు, యునైటెడ్ వర్కర్స్ నాయకులు ఎన్.పి.రావు, కె .మాణిక్యం , ఎంప్లాయిస్ యూనియన్ డిపో అధ్యక్షులు బి.ఎన్.బాబు , ఎల్.వి.ఎస్. నారాయణ ఎడిసి, జి.ఎస్.నారాయణ ఎడిసి, యూనియన్ నాయకులు బి.వి.రావు , ఎం.ఆర్.క్రిష్ణ , అనురాధ , జక్కా.శ్రీను, ఎల్.ఎన్.రావు , గంగారావు, వీరవరం.శ్రీను మరియు యూనియన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# కాకినాడ జిల్లాకు సత్యలింగం నాయకర్ నామకరణం చేయాలి

**- 2వ తేదీన పాదయాత్రలో అందరూ పాల్గొనాలి**

**- సాధన సమితి పిలుపు**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లాకు మహాదాత మల్లాడి సత్యలింగం నాయకర్ నామకరణం చేయాలని చారిటీస్ పూర్వపు విద్యార్థులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజలు మరియు సంఘస ంకర్తలు, మేధావులు కోరుకుంటున్నారని, అట్టి మహానుభావుడి పేరు కాకినాడ జిల్లాకు పెడితే ప్రజలందరూ హర్షిస్తారని పలువురు పెద్దలు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాకినాడ జిల్లా పేరు కొరకు దరఖాస్తు కొరకు చివరి తేదీ 02-09-2025 తారీఖు కాగా మల్లాడి సత్యలింగం నాయకర్ గారి పేరును కాకినాడ జిల్లాకు పెట్టాలని సాధన సమితి 02-09-2025 తారీఖున ఉదయం 9:00 గంటలకు జగన్నాధపురం ఎంఎస్ఎన్ చారిటీస్ వాదనుండి కాకినాడ కలెక్టర్ ఆఫీస్ వరకు పాదయాత్రగా వెళ్లాలని పెద్దలు నిర్ణయించారు. కావున అందరూ ఈ ర్యాలీలో పాల్గొవాలని కోరారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానం

**- పాల్గొన్న భక్తులు**



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని, అన్నప్రసాదం స్వీకరించారు. వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్క ుమార్, సిబ్బంది వెంకట రమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోవ, శివ పాల్గొన్నారు.

## వరద ముప్పు గ్రామాల్లో టిడిపి బృందం పర్యటన

**– వరద బాధిత గ్రామానికి నిత్యవసర సరుకులు పంపిణీ**



**చింతూరు,మేజర్‌న్యూస్ :** చింతూరు మండలంలోని వరద ముంపునకు గురైన ఏజీ కోడేరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ బృందం ఆదివారం సాయంత్రం పర్యటించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి మఠం భాస్కర్ ఆదేశాల మేరకు, చింతూరు మండల అధ్యక్షులు ఎండి జమాల్ ఖాన్ సూచన మేరకు, తెలుగుదేశం నాయకులు ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వారికి నిత్యవసర సరుకుల సర్పంచ్ అగరం సుబ్బలక్ష్మి చేతులమీదుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. చింతూరు నుంచి నిత్యావసర సరుకులు తీసుకొని, నాటు పడవలో ఏజి కోడేరు ఒడ్డు గుంపుకి చేరుకొని వారికి బియ్యం, పప్పు, నూనె ఉల్లిపాయలు, బంగాళదుంపలను అందజేశారు. అనంతరం టీడిపి కార్యకర్త గ్రామశాఖ కార్యదర్శి క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. ఆయనను నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు ఎండి జహంగీర్, మంగవేణి, జానీ రియాజ్, సల్మాన్ రాజు, వెంకటేశ్వరావు, కూర బాబురావు, జబ్బర్, వెంకటేశ్వరరావు, జాఫర్, ప్రసంగి, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నాయకులు మొద్దు నిద్ర వీడి వాస్తవాల్లోకి రండి

### ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్న ఘనత చంద్రబాబు దే

### రాబో స్థానిక సంస్థల ఎన్నికల్లో

### కూటమిదే హవాబి మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరాజు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్:** వైసిపి నాయకులు మొద్దు నిద్ర వీడి వాస్తవాల్లోకి రావాలని మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన రాజవొమ్మంగి టిడిపి కార్యాలయం వద్ద స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి పాత్రికేయులతో సమావేశం ఏర్పాటు చేశారు. శనివారం ఎమ్మెల్సీ అనంత బాబు, మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆధ్వర్యంలోరాజవొమ్మంగి లో బాబు సూరిటీ- మోసం గ్యారెంటీ అనే కార్యక్రమం పెట్టి తప్పుడు ఆరోపణలు చేయడంప్రజలను మభ్యి పెట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడేదిన్నర కాలంలోనే ఇచ్చిన హామీలు నెర వేర్చడంజరిగింది అన్నారు. పేదలకు ?5 కే అన్న క్యాంటీన్ ద్వారా భోజనం, వృద్ధులకు3000 నుండి 4000 పెన్షన్, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్ ప్రయాణం అమలు చేయడం జరిగింది అన్నారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థ ల ఎన్నికల్లో టిడిపి,బిజెపి జనసేన అభ్యర్థిలకే ప్రజలు పట్టం కడతారు అన్నారు. ప్రజలు వైసిపి కితగిన బుద్ధి చెప్పిన ఇంకా జ్ఞానోదయం కలగలేదని మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు అన్నారు.ముప్పన కేశవ్, మధు, వీరబాబు, లోవరాజు తదితరులు ఉన్నారు.

# ఆటో కార్మికులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి

– సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ డిమాండ్



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** స్త్రీ శక్తి పథకం (ఉచిత బస్సు) విధానం ద్వారా నష్టపోతున్న ఆటో కార్మికులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని సిపిఐ నాయకులు శాఖ రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం పిఠాపురం స్థానిక ఉప్పాడ సెంటర్లో రజాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పిఠాపురం ఆటో యూనియన్ సభ్యులతో కలిసి పాల్గొని నిరసన తెలియజేశారు. సాకా రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ... ఉదయం లేచి ఆటో నడుపుకుంటే గాని జీవనోపాధి సాగని ఆటో కార్మికులకు ఫ్రీ బస్సును ద్వారా వాళ్ళ పొట్టలు కొట్టడం మంచి పద్ధతి కాదని, ఆటో డ్రైవర్లలో డిగ్రీలు డిగ్రీలు చదువుకుని జీవనోపాధి లేక ఈ ఆటోని ఉపాధిరంగంగా ఎంచుకుని జీవనోపాధి సాగిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ఆర్టీసీకి ఆదాయం ఇబ్బంది కలుగుతుందని, అదేవిధంగా ఆటో మెకానిక్ లు కూడా ఉపాధి కోల్పోయే అవకాశం ఉందన్నారు. వెంటనే ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ఆటో కార్మికులకు నెలకి రూ. 20,000 ఇవ్వాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆటో కార్మికులతో కలుపుకుని దశల వారి పోరాటం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ కార్మికులు పందిరి లోవరాజు, కంది ప్రసాద్, సన్నాబత్తుల లక్ష్మణ్ గోవింద్, బందిల మోహన్, బొండాడ అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమాజ సేవలు ప్రశంసనీయం

– కాజులూరులో ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

– మెగా రక్తదాన శిబిరంను ప్రారంభించిన మంత్రి సుభాష్

**కాజులూరు,మేజర్న్యూస్** :రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ సమాజానికి అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం కాజులూరులో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. స్థానిక జనసేన పార్టీ నాయకులు అన్యం శ్రీరామ్ ఆధ్వర్యంలో మెగా రక్తదానం నిర్వహించారు. సెప్టెంబర్ 2న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సుభాష్ మాట్లాడుతూ సమాజానికి సేవ చేయాలనే సదుద్దేశంతో పవన్ కళ్యాణ్ పార్టీను స్థాపించి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారని కీర్తించారు. కూటమి ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా తనదైన శైలిలో ప్రజ సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు. సమాజాన్ని జాగృతం చేసే కార్యక్రమాలు చేపట్టి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన పుట్టినరోజు వేడుకలు ముందస్తుగా నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. ఏఎంసి చైర్మన్ అక్కల రిష్వంత్రాయ్ మాట్లాడుతూ మానవతా విలువలు ఉన్న గొప్పనాయకుడుగా, మంచితనానికి నిదర్శనంగా డిప్యూటీ సీఎం ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్నారన్నారు.

జనసేన ఇంచార్జ్ పోలిసిటీ చంద్రశేఖర్, గంధం పళ్ళం రాజు,యాళ్ళ కృష్ణారావు, దేగల సతీష్, దుగ్గిన బాబ్జి, యువసేన సతీష్ తదితరులు మాట్లాడుతూ విలువైన రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన అన్యం శ్రీరామ్ ను అభినందించారు. వారి తండ్రి స్వర్గీయ అన్యం గోవిందు చేసిన సేవలను కొనియాడారు. ఈసందర్భంగా రక్తదానం చేసిన దాతలను మంత్రి సుభాష్ తదితరులు ప్రశంసించారు. అనంతరం కేకు కోసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పవన్ కళ్యాణ్ అభిమానులు, యువకులు, కూటమి పార్టీ నాయకులు పాల్గొని రక్తదానం చేశారు.

## శ్రీ వరసిద్ధి వినాయక విగ్రహం వద్ద మహా అన్నదానం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట పట్టణంలో శ్రీ వరసిద్ధి వినాయక 10వ నవరాత్రి మహోత్సవములు సందర్భంగా స్థానిక సంపంగి తోట యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది .భారీగా భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బదుగు శ్రీకాంత్, పట్టణ గౌర అధ్యక్షులు అడబాల కుమారస్వామి మున్సిపల్ కౌన్సిలర్ బలుసు వాసు టిడిపి నాయకులు వల్లూరు గాంధీ, 23 వ వార్డు తెలుగుదేశం నాయకులు పడాల వీరబాబు, వైసిపి కౌన్సిలర్ సురేష్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

# క్లీన్ ఇండియా - డస్ట్బిన్ వాడకంపై అవగాహన కార్యక్రమం








**కాకినాడ, మేజర్న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఆగష్టు 31వ తేదీన క్లీన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా డస్ట్బిన్ వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ డస్ట్బిన్లలో చెత్తను వేయడం ద్వారా పరిసరాలు శుభ్రంగా ఉంటాయి. ఇది దోమలు,ఈగలు వంటి రోగకారక క్రిముల వ్యాప్తిని అరికడుతుంది మరియు ఆరోగ్యక రమైన జీవనశైలికి దారితీస్తుంది అని తెలియజేశారు. స్మార్ట్ సిటీ కార్య క్రమం క్రింద కాకినాడ ర్యాంక్ మెరుగు పరచడానికి తమవంతు కృషిని మా విద్యార్థినిలు చేస్తున్నారన్నారు. ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరు చేసి డస్ట్బిన్సలో వేయడం వల్ల వ్యర్థాల నిర్వహణ సులభతరం అవుతుంది. తద్వారా రీసైక్లింగ్ మరియు కంపోస్టింగ్ పద్ధతులు మెరుగుపడతాయి అని తెలియజేశారు.కార్యక్రమంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగశ్రీకాంత్,ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ యమ్.శ్రీనివాస్, కె.నవ్య మరియు ఎన్.ఎస్. ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

## జిల్లాలో సెప్టెంబర్ ఒకటవ తేదీన వికలాంగులకు యథావిధిగా పెన్షన్ల పంపిణీ

– కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 2,35,813 మందికి రూ.102 కోట్ల 80 లక్షలు సెప్టెంబర్ ఒకటవ తేదీన ఎన్ టీ ఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీకి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. అందులో వివిధ కేటగిరి పరిధిలో 33,177 వికలాంగ పెన్షన్లు ఉన్నాయన్నారు. వీరిలో 3,211 మందికి 40 శాతం కంటే తక్కువ వైకల్యం ఉన్నట్లు గుర్తించి, రీ-అసెస్మెంట్లో భాగంగా వీరికి నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు.

ఆయా కేటగిరీలో తాత్కాలిక సర్టిఫికెట్లు కలిగిన మెంటల్ రిటార్డేషన్, మెంటల్ ఇల్లెనెస్ మరియు లోకోమోటార్ కేటగిరికి చెందిన 640 మందికి నోటీసులు ఉపసంహరించడం జరిగిందన్నారు. వీరికి సెప్టెంబర్ 1వ తేదీన యథావిధిగా పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

**-అప్పీలు చేసుకున్న వారికీ యథావిధిగా పెన్షన్లు పంపిణీ :**

ప్రభుత్వ ఆదేశాల మేరకు అప్పీలు కు ఇచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకొని మిగిలిన 2,571 మంది వికలాంగ పెన్షన్దారుల్లో 2,538 మంది సంబంధిత ఎంపీడీవో లేదా మున్సిపల్ కమిషనర్ల వద్ద అప్పీలు చేసుకున్నారనీ , వీరికి కూడా యథాతథంగా సెప్టెంబర్ ఒకటవ తేదీన పెన్షన్ల చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో కేవలం 33 మంది మాత్రమే వివిధ కారణాల వలన దరఖాస్తు చేసుకోలేదనీ, వారిలో 21 మంది అప్పీల్ చేసుకోవడానికి ఆసక్తి లేదని లిఖితపూర్వకంగా తెలియ చేశారన్నారు. మిగిలిన వారు స్వయానికంగా వేరే మార్గాలను అనుసరించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

**-దివ్యాంగ పెన్షన్ పంపిణీ వివరాలు:**

ఈ సెప్టెంబర్లో జిల్లావ్యాప్తంగా ఉన్న 33,177 వికలాంగ పెన్షన్దారుల్లో 33 మందిని మినహాయించి మిగతా 33,144 మందికి పెన్షన్లు పూర్తిగా పంపిణీ చేయబడతాయన్నారు. బెడ్రిడెన్ వారికి రూ.15,000/- మరియు మిగతావారికి రూ.6,000/-లు యథావిధిగా పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు.

## సముద్ర తీర పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు

- ప్రతి ఒక్కరు స్వచ్ఛతను పాటించాలి
- డైరెక్టర్ డాక్టర్ నాయుడు




**కాకినాడ, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్వచ్ఛ సముద్ర తీర పరిశుభ్రత కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఆదివారం సేవా కార్యక్రమాలలో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాన్ని కాకినాడ ఎన్టీఆర్ బీచ్‌లో నిర్వహించారు. 80 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బృందాలుగా విడిపోయి జలచరాలకు ఇబ్బంది కలిగించే ప్లాస్టిక్ స్పూన్‌లను, వలముక్కలను, ప్లాస్టిక్ వ్యర్థాలను, గాజు బాటిల్లను సేకరించారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ఆవరణ వ్యవస్థను రక్షించాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ విషయమై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని అన్నారు.

స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రజలలోకి తీసుకువెళ్లిఅవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1న జిల్లా వ్యాప్తంగా మీకోసం కార్యక్రమం



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్య తనిస్తూ ప్రతి సోమవారం "మీకోసం కార్యక్రమం (ప్రజా సమస్యల పరిష్కార వేదిక)" నిర్వహిస్తున్నది. ఈ క్రమంలో సెప్టెంబర్ ఒకటవ తేదీ (సోమవారం)న కలెక్టర్ వారి కార్యాలయం, డివిజన్, మండల, మున్సిపల్ మరియు సచివాలయం కార్యాలయాల్లో మీకోసం కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు. అర్జీల నమోదు - మీకోసం వెబ్‌సైట్ & 1100 కాల్ సెంటర్ ద్వారా సౌకర్యం ఉంది. అర్జీదారులు తమ సమస్యలను నమోదు చేసుకోవడానికి వీవవవ.శీఱఎ.ఖజా.గ్రశీజ.అఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్‌సైట్ ద్వారా నేరుగా అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అలాగే అర్జీల స్థితి గురించి తెలుసుకోవాలనుకున్నప్పుడు 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు. అదేవిధంగా వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 95533 00009 ద్వారా కూడా వివిధ పౌర సేవలు పొందే అవకాశం ఉందన్నారు.

- పూర్తి స్థాయిలో ఏర్పాట్లు - ప్రత్యేక సౌకర్యాలు కల్పన

అర్జీ స్వీకరణ సందర్భంగా అన్ని పిజిఆర్ఎస్ కేంద్రాల్లో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాత సహాయకులు, రిసెప్షన్ సెంటర్లు, జిల్లా స్థాయి అధికారులు హాజరు, మండల స్థాయి అధికారుల హాజరు (వీడియో కాన్ఫరెన్స్ ద్వారా), వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు, తాగునీరు, సిఎంవో రిపోర్టులు తదితర సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. ప్రజల సమస్యలు వేగంగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని ఆమె స్పష్టం చేశారు.

## కేఏఆర్ హాస్పటల్‌లో మోకాళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతం



**అనపర్తి, మేజర్ న్యూస్ :** అనపర్తి నియోజకవర్గ కేంద్రప్రాంతమైన అనపర్తి గ్రామంలో అత్యాధునిక నూతన వైద్య పరికరాలతో మోకాళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించి , గంటల వ్యవధిలో శ్రమించి ఆర్థో వైద్యులు విజయం సాధించారు.మండపేట మండలం వెలగ తోడు కు చెందిన బి శ్రీనివాసరావు మోకాళ్ళ నొప్పుతో నడవడానికి వీలు లేనంతగా తీవ్రమైన నొప్పితో బాధపడుతూ అనేకమంది వైద్యులకు చూపించిన ఫలితం లేకపోవడంతో అనపర్తి లోని కె ఏ ఆర్ ఆర్థో విభాగం వైద్య నిపుణులు డా. కర్రి సాయి వెంకట కృష్ణారెడ్డిని సంప్రదించారు, వైద్యుల సలహా మేరకు ఎక్సరే, ఇతర పరీక్షలు చేయించిన తర్వాత ఎడమ మోకాలు చిప్ప అరిగినట్లు నిర్ధారణ చేశారు,రోగి శ్రీనివాసరావుకు శాస్త్ర చికిత్స అవసరమని భావించిన వైద్యులు డాక్టర్ కర్రి సాయి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మత్తు వైద్యులు డాక్టర్ కార్తీక్ పర్యవేక్షణలో ఫాస్ట్ ట్రాక్ నీ రిప్లేస్మెంట్ పద్ధతిలో కోబాల్ట్ క్రోమియం అండ్ టైటానియం ఎల్లాయిస్ పరికరంతో శస్త్ర చికిత్స నిర్వహించారు, గ్రామీణ ప్రాంతాలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ దృఢత్వంతో, నాణ్యత కలిగిన పరికరమని, ఎమ్ ఆర్ ఐ కాంపెక్టబుల్ అని శస్త్ర చికిత్స నిర్వహించి గంటల వ్యవధిలో నడిపించడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. గత మూడు ఏళ్లగా తీవ్రమైన నొప్పితో బాధపడుతూ వ్యవసాయ పనులు కూడా చేయలేక ఇబ్బంది పడేవారని కుటుంబ సభ్యులు తెలిపారు, వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పెట్రోలు పోసి అంటించిన ఘటనలో చికిత్స పొందుతూ బాధితుడు మృతి

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** భర్త తాగొచ్చి ప్రతిరోజు గొడవ చేస్తుండడంతో విసిగి చెందిన భార్య పెట్రోల్ పోసి తగలబెట్టిన ఘటన మంగళవారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో చోటుచేసుకున్న విషయం విధితమే. వివరాలు ప్రకారం రావులపాలెం మండలం గోపాలపురం గ్రామానికి చెందిన మట్ట ఏంజలీనా జెన్నీఫర్ థామస్ తన భర్త మట్టా శ్రీనివాస్ ప్రతిరోజు తాగి వచ్చి వేధించడంతో వేధింపులు తాళలేక 25వ తేదీ రాత్రి సుమారు మూడు గంటల సమయంలో నిద్ర పోవుచున్న శ్రీనివాస్‌పై తన వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను పోసి నిప్పు పెట్టగా భర్త మట్టా శ్రీనుకు తీవ్ర గాయాలయ్యాయి.

వెంటనే రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ నుండి ఉన్నత వైద్యం కోసం కాకినాడ తరలించగా అక్కడ చికిత్స పొందుతు శనివారం రాత్రి మృతి చెందాడు. ఈ విషయమై రావులపాలెం ఎస్సై కె.వి.రమణ రెడ్డి ఇప్పటికే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముక్కామలలో వినాయకచవితి వేడుకలలో భాగంగా భారీ అన్నసమారాధన



పెరవలి, మేజర్ న్యూస్ : ముక్కామల గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఆగస్టు 31 వ తేదీ ఆదివారం ఉదయం మెరకవీధి రామాలయం వినాయక ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో బ్రహ్మాండమైన అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ అన్న సమారాధన కార్యక్రమంలో వివిధ రకాలైన పిండి వంటలు తో బ్రహ్మాండమైన భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముక్కామల మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సుమారు 3 వేల మంది హాజరై శ్రీ వినాయక స్వామివారి అన్నప్రసాదాలు స్వీకరించారు.

# నీట్ విజేత యామినికి ఘన సత్కారం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** విద్య పట్ల శ్రద్ధాసక్తులు కలిగి క్రమశిక్షణతో అభ్యసనం సాగిస్తే ఎంతటి విజయాన్నైనా సొంతం చేసుకోవచ్చని తిరుపతి సెంటినరీ సెయింట్ జాన్ లూథరన్ సంఘ కాపరి అంబటి మోజెస్ రాజు పేర్కొన్నారు. పెద్దాపురం మండలం తిరుపతి గ్రామానికి చెందిన మాసా చంద్రరావు,సూకరత్నం దంపతుల కుమార్తె మాసా యామిని సౌమ్యశ్రీ ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో విజయం సాధించి ఎంబిబిఎస్ సీటు కైవసం చేసుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సెయింట్ జాన్ లూథరన్ సంఘం స్థానిక జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో యామిని సౌమ్యశ్రీకి ఆదివారం ఘనంగా పౌర సన్మానం నిర్వహించారు. బస్సు సౌకర్యం కూడా లేని చిన్న గ్రామంలో జన్మించి ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించి రాజమండ్రి ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించడం ద్వారా గ్రామానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరు విద్యార్థి దశలో ఉన్నత లక్ష్యాలు నేర్పరచుకొని దేవుని యెడల భయభక్తులు కలిగి లక్ష్య సాధన కోసం కృషి చేయాలని యువతకు సూచించారు. స్థానిక జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో యువత సంఘ సభ్యులు ఆమెను పూలమాలలతో ఘనంగా సత్కరించారు. గ్రామ చరిత్రలో మొట్టమొదటిసారిగా ఎంబిబిఎస్ సాధించి వైద్య విద్యలో ప్రవేశిస్తున్న యామినికి హార్దిక శుభాకాంక్షలు అందజేశారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని విజయాలు సాధించి నిరుపేదలకు వైద్య సేవలు అందించేలా దేవుని ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. ఉలిమేశ్వరం గ్రామంలో పాస్టర్ సత్యానందం ఆధ్వర్యంలో సంఘస్తులు యామిని ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలియజేశారు వైద్య విద్యలో రాణించి తిరుపతి ఉలిమేశ్వరం గ్రామాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆశీస్సులు అందజేశారు కార్యక్ర మంలో జై భీమ్ యూత్ సభ్యులు సెయింట్ జాన్ సంఘ సభ్యులు పాల్గొన్నారు

## సిఐ వైఆర్‌కె శ్రీనివాస్ పర్యవేక్షణలో గణేష్ నిమజ్జనాలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేటలో స్థానిక పుష్కర కాలువలో గణేష్ నిమజ్జనాలు మొదలయ్యాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనల జరగకుండా ఎప్పటి కప్పుడు పోలీసులు బందోబస్తు చేపడుతున్నారు. ఆదివారం జరిగిన గణేష్ నిమజ్జనాలు సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగాయి. గణేష్ నిమజ్జనాలు జరిపే భక్తులకు తగిన సూచనలు సిఐ సూచించారు. ఆదివారం 5వ రోజు కాబట్టి నిమజ్జనాలు తక్కువగా జరిగాయి,, వచ్చే గురువారం, శనివారం 9వ రోజు, 11వ రోజు కాబట్టి ఎక్కువ నిమజ్జనాలు జరుగుతాయి. అందువలన మరింత బందోబస్తును ఏర్పాటు చేస్తామని సిఐ వై ఆర్ కె తెలిపారు.